# డంపింగ్ యార్డ్‌తో సహజ వనరులు నాశనం




## పండుగ రోజు సైతం నిరసన కార్యక్రమాలు గ్రామంలో హెూలీ వేడుకలకు దూరం

**గుమ్మడిదల, మార్చి 14 సిరిన్యూస్**

జిల్లా అంతటా హెూలీ సంబరాలు జరుపుకుంటున్నా మండలంలోని నల్లవల్లి, కొత్తపల్లి గ్రామాలలో మాత్రం ఆ సంబరాలకు దూరమయ్యారు. డంపింగ్ యార్డ్ తీసుకువచ్చి మా గ్రామంలో ఏర్పాటు చేస్తే ఎలా సంబరాలు జరుపుకుంటా మనుకున్నారు. డంపింగ్ యార్డ్‌ను తరిమేసేవరకు అన్ని ఆనందోత్సవాలకు దూరంగానే ఉండవలసిన పరిస్థితి నెలకొందని నల్లవల్లి, కొత్తపల్లి గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి, కొత్తపల్లి గ్రామంలో డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా శుక్రవారం హెూలీ పండుగను సైతంలెక్కచేయకుండా నిరసన కార్యక్రమాలను కొనసాగించారు. ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటు జరిగితే మా ప్రాంతం దుర్భర పరిస్థితిలోకి మారుతుందని వ్యవసాయమే జీవనాధారంగా బతుకుదెరువు కొనసాగిస్తున్నామని నల్లవల్లి, కొత్తపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డ్‌ను ఎత్తివేస్తే ఇలాంటి పండుగలు మరెన్నో జరుపుకుంటామన్నారు. నిత్యం వ్యవసాయ పంట పొలాల వద్ద కలుషితమైన భూగర్భ జలాలు వాయు కాలుష్యం వల్ల ఎన్నో పడరాని పాట్లు పడవలసిన పరిస్థితి ఎదురవుతుందని వారు తెలిపారు. పచ్చని పంట పొలాల మధ్య నిర్మలమైన వాతావరణంలో ఉంటున్న మాకు ఈ డంపు యార్డ్ చిచ్చుతో పడరాని పాట్లు పడవలసిన పరిస్థితి వస్తుందని వారు తెలిపారు. ఆరోగ్య సమస్యలతో పాటు మా పిల్లల భవిష్యత్తు నాశనమవుతుందని ఈ పోరాటాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. కచ్చితంగా భవిష్యత్ తరాలలో దుర్భర పరిస్థితిని ఎదుర్కోవలసి ఉంటుందని వారు కన్నీటి పర్వంతమయ్యారు. ఆనందోత్సవాల మధ్య జరుపుకునే హెూలీ పండుగ ను సైతం బహిష్కరించి డంప్ యాడ్ కు వ్యతిరేకంగా పోరాటం చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మహిళా సంఘాలు, కుల సంఘాలు, యువజన సంఘాలు వ్యతిరేకంగా పోరాటం సాగిస్తున్న ప్రభుత్వంలో మాత్రం ఎలాంటి చలనం కనిపించడం లేదన్నారు. డంప్యాడ్ ఏర్పాటు జరిగితే భవిష్యత్తులో ఈ ప్రాంతంప్రశ్నార్ధకంగానే మారుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఇటుక బట్టీల్లో ఒరిస్సా కార్మికుల హెూలీ సంబరాలు

**గుమ్మడిదల,మార్చి 14 సిరిన్యూస్**



బతుకుదెరువు కోసం రాష్ట్రాలను వదిలి వచ్చి ఎర్రటి ఎండలో కష్టం చేసుకుంటూ పొట్ట గడుపుకుంటున్న మాకు హెూలీ పండుగను ఆనందోత్సవాల మధ్య జరపడం చాలా ఆనందంగా ఉందని ఒరిస్సా ఇటుక బట్టిల కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. అన్నారం గ్రామ పరిధిలో ఉన్న ఇటుక బట్టీల్లో ఒడిశా కార్మికులు హెూలీ సంబరాళ్లు అంగరంగా వైభవంగా జరుపుకున్నారు ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న ఒడిశా రాష్టానికి చెందిన కార్మికులు ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటుంటే వారి కళ్ళలో కనిపించే ఆనందం అంతా ఇంతా లేకుండా పోయింది. వారు ఆనందోత్సవాల మధ్య పండుగను జరుపుకున్నారు. అన్నారం మాజీ సర్పంచ్ మురళి ఆధ్వర్యంలో ఇటుకబట్టిల కార్మికులతో హెూలీ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒరిస్సా కార్మికులను సన్మానించారు. మాజీ సర్పంచ్ మురళి మాట్లాడుతూ బతుకుతెరువు కోసం మన రాష్టానికి వచ్చిన వాళ్లకి పండుగలోటు ఉండకూడదని వారితో పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి పండగకు ఇలా అన్ని ఏర్పాట్లు చేస్తూ వాళ్లతో పాటు నేను కూడ పండగ జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి

**డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ప్రమాదాలను అరికట్టాలి**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి, మార్చి 14 ( సిరి న్యూస్ )**



హెూలీ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పర్యవేక్షించారు. పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటు విధులను నిర్వర్తించాలని సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లను పరిశీలించి, ప్రమాదాలు చోటు చేసుకోకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహిస్తూ... ఉండాలని తెలియజేశారు. హెూలీ సందర్భంగా ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో పండుగ నిర్వహించుకోవాలని ఇతరుల అనుమతి లేకుండా రంగులు పూయడం లాంటివి చేయకూడదన్నారు. వాహనదారులపై రంగులు వేయడం లాంటివి చేయకూడదని తెలిపారు. హెూలీని పురస్కరించుకొని యువత తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి కదలికలను గమనించాలని తెలియజేశారు. వాగులు చెరువులు నదులలోనికి ఈత రానివారు వెళ్లకపోవడం శ్రేయస్కరమని ఎస్పీ తెలియజేశారు.

# గుమ్మడిదల పారిశ్రామిక వాడలో రంగురంగుల హెూలీ సంబరాలు

**గుమ్మడిదల, మార్చి 14 సిరిన్యూస్**



రంగు రంగుల హెూలీ పండుగను గుమ్మడిదల మండలంలో ఆనందో త్సవాల మధ్య జరుపుకున్నారు గురువారం రాత్రి కామ దహనం అనంతరం శుక్రవారం నాడు రంగురంగుల రంగోలి పండుగను మండలప్రజలు ఆనంద ఉత్సవాల మధ్యఘనంగా జరుపుకు న్నారు. ఉదయం నుండి గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొన్నది. సహజ సిద్ధమైన రంగులను చల్లుకుంటూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గుమ్మడిదలలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి తన సభ్యులతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా తిరుగుతూ అందరికీ రంగులు చల్లుతూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారుకార్యక్రమంలో కాలకంటి రవీం దర్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులుముద్దుల బాల్ రెడ్డి, వర్తక సం ఘం అధ్యక్షులు సత్యనారాయణ, రైతు సంఘం అధ్యక్షులు సదానం ద రెడ్డి, రైతు సంఘం మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, సూర్యనారాయణ చంద్రారెడ్డి,ఉదయ్ కుమార్, పొన్నాల శ్రీనివాసరెడ్డి, వాసుదేవ రెడ్డి దేవేందర్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, రాములు గౌడ్ పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి ఆలయంలో పూజలు



హెూలీ పండుగను పురస్కరించుకొని బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ఆనవాయితి ప్రకారం హెూలీ పండుగ రోజు స్వామివారి అమ్మవార్లకు రంగులు చల్లి పూజలు చేసిన అనంతరం గ్రామంలో కూలీ పండుగను జరుపుకుంటారు. ఆనవాయితీగా వస్తున్నందున తెలిపారు ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు సోమయ్య ,ధర్మకర్తలు, గ్రామ పెద్దలు, ఆలయ వతన్ దారులు పాల్గొన్నారు.

# పిఆర్టియు ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు

**సంగారెడ్డి, మార్చి 14 ( సిరి న్యూస్ )**



పిఆర్‌టియు సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఐబి వద్ద హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ప్రభు మాట్లాడుతూ ఈ హెూలీ పండుగ ప్రజల్లో రంగురంగుల కలర్స్ తో అందరినీ ఒకటి చోటికి చేర్చి సంబరాలు చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని, చెడుపై మంచి సాధించడం హెూలీ ప్రత్యేకత కులమతాలకతీతంగా హెూలీ పండుగ జరుపుకోవడం చాలా ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జి రామ్ రెడ్డి, హెచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎం సురేందర్, ఎస్ రాములు, కే రాజు, శ్రీనివాస్, యాదవ రెడ్డి పాల్గొన్నారు.